గోసాలను ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర - గంగవరం : పల్లె పండుగలో భాగం మండలంలోని పాత రామవరంలో ఉపాధి హామీ నిధులు 185000తో నిర్మించ గోశాలను ఎంపీపీ కృష్ణా రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతుల కోసం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీజీ రామకృష్ణ, ఉపాధి హామీ ఏపీవో ప్రకాష్పుంచ్ పార్వతి, ఎంపీటీసీ పద్మావతి, టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున్, బిజెపి మండల అధ్యక్షులు నీలాలమ్మ, బీజేపీ జిల్లా మోర్చా కార్యదర్శి వెంకటేశ్వర రావు, జేఈఈ పద్మనాభం, పంచాయతీ కార్యదర్శి ఎం.గోపాల కృష్ణ, మాజీ సర్పంచ్ వీరబాబు, సూర్య చంద్ర, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఎఫ్ ఏ లు, ఉపాధి హామీ వేతన దారులు పాల్గొన్నారు.

పండగుల పేరు చెప్పి ప్రయాణికులపై చార్జీల భారం

పునరాలోచన చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కారే శ్రీనివాస్ డిమాండ్

విశాలాంధ్ర - చింతపల్లి/సీలేరు : పండగల పేరు చెప్పి ప్రయాణికులపై అధిక చార్జీల భారం మోపుతుండడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కారే శ్రీనువాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కూలి పనులు కోసం కొందరు, ఉన్నత విద్యను అభ్యసించేందుకు మరి కొందరు, వివిధ శాఖలలో ఉద్యోగాల కోసం ఇంకొందరు వివిధ ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి ప్రధాన పండగలు సమయములో వారి వారి స్వగ్రామాలకు వచ్చి బంధువులతో సర దాగా ఉందామను కున్న తరుణంలో పేద, మధ్య తరగతి ప్రజలపై ప్రభుత్వాలు అధిక చార్జీల భారం మోపడం భాదా కరమన్నారు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచించా లన్నారు. రాష్ట్ర ంలో పనులు లేక కూలి పనుల కోసం వలస వెళ్లిన నిరుపేద కూలీలు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకొని ఎంతో కొంత నగదుతో పండగలు చేసుకుందామని స్వగ్రా మాలకు తరలి వస్తున్న నిరుపేదలు, మధ్య తరగతి ప్రజలపై పండగల పేరిట అధిక చార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ పై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే సాంప్రదాయం కొనసాగితే రాను రాను సాంప్రదాయంగా జరుపుకునే పండుగలు కూడా పేద, మధ్య తరగతి ప్రజలు జరుపుకోలేని పరిస్థితి దాపురిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకొని ప్రజలపై చార్జీల భారం పడకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

13 నుంచి అమేజాన్ 'గ్రేట్ రిపబ్లిక్ డే సేల్' 2025

విశాలాంధ్ర - పాడేరు : ఎంతగానో వేచి ఉన్న షాపింగ్ ఫెస్టివల్, అమేజాన్ ఇండియా వారి 'గ్రేట్ రిపబ్లిక్ డే సేల్, జనవరి 13, 2025 అర్ధరాత్రి 12:00 గంటల నుండి ప్రారంభమ వుతుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ప్రైమ్ సభ్యుల కోసం ప్రత్యేకించి 12 గంటలు ముందుగా అందుబాటులో ఉంటుందన్నారు. స్మార్ట్ ఫోన్లు, ఫ్యాషన్ మరియు బ్యూటీ, హోమ్ మరియు కిచెన్, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, పెద్ద ఉపకరణాలు, కిరాణా సరుకులు, రోజువారి అవసరాలు, మరియు ఇంకా ఎన్నో వంటి శ్రేణులలో విక్రేతలు అందించే లక్షలాది ఉత్పత్తుల కోసం కస్టమర్లు తమ నూతన సంవత్సరం షాపింగ్ ను అమెజాన్ డాట్ ఇన్ లో ప్రారంభించవచ్చు అన్నారు.

వన్ ప్లస్, యాపిల్, బోట్, శామ్ సంగ్, సోనీ, ఎల్జీ, క్రాక్స్, టైటాన్, లోరియల్, లాక్మే, ప్యాంపర్స్, మరియు ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుండి విభిన్నమైన ఉత్పత్తుల శ్రేణిని షాపర్స్ అన్వేషించవచ్చునన్నారు. శ్రేణులలో ప్రముఖ డీల్స్ ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్, ఈఎంఐ లావాదేవీలపై 10 శాతం తక్షణ డిస్కౌంట్‌తో మరింత ఆదా లభిస్తుందన్నారు. అమేజాన్ పే లేటర్‌తో, రూ. 60,000 వరకు తక్షణ క్రెడిట్ మరియు వెల్కం రివార్డ్స్ రూ. 600 వరకు పొందవచ్చుని, వన్ ప్లస్, యాపిల్, శామ్ సంగ్, ఐక్యూఓఓ, రియల్మీ, గ్జియోమి, పోకో, మోటోరోల, హెూనర్, లావా, టెక్నో, ఇంటెల్ ఇంకా ఎన్నో వాటితో సహా ప్రముఖ స్మార్ట్ ఫోన్ బ్రాండ్స్ నుండి గొప్ప డీల్స్, సరికొత్త మోడల్స్, ఆకర్షణీయమైన ధరలులో లభిస్తాయని చెప్పారు.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లా డుతూ సంక్రాంతి పండుగను కళాశాలలో నిర్వహించడం వలన విద్యార్థులలో మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలగడం తోపాటు మన జీవితాల్లో పండగల ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో కుల మత ప్రాంత బేధాలు లేకుండా ప్రతీ ఒక్కరు ఆనందోత్సాహలతో మూడు రోజులు జరుపుకొనే పండగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగ అందరిజీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగవల్లులు, మేహింది, కేశాలంకరణ, సాంప్రదాయ వస్త్ర ధారణ, ఖోఖో, కబడ్డీ, మ్యూజికల్ చైర్, వంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. అధ్యాపకులు విద్యార్థులు కలిసి కళాశాలలో బోగిమంటలు వేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్, జి.వెంకటరావు, ఆర్‌చి హెచ్ నాగేశ్వరరావు, జి.హారతి, డాక్టర్ వై.పద్మ, కె.శకుంతల, యస్.అప్పనమ్మ, కె.శైలజ, యస్.రమేష్, జి.సాయికుమార్, బి.శ్రీనివాసరావు, మూర్తి, సంగం నాయుడు, సినయ్య ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని జీడి గుప్ప గ్రామములో శనివారం ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవం కనుగుల రవీంద్రారెడ్డి అధ్యక్షతన పంచాయతీ పరిధిలో ఉన్న కొండారెడ్డి అందరితో కలిసి జెండా ఆవిష్కరణ నిర్వ హించారు. జిల్లా నాయకులు ముర్ల కనకా రెడ్డి మరియు నాయకులు వల్ల కృష్ణారెడ్డి కదల కొండారెడ్డి ముర్ల జగపతి రెడ్డి కనుగుల శ్రీనివాస్ రెడ్డి అమర వీరులకు పూలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముర్ల కనకారెడ్డి మాట్లాడుతూ కొండ రెడ్లకు వైద్యం విద్య ఉపాధి ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఐటిడి ఆఫీసుల నందు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని పతి కొండ రెడ్డి కుటుంబానికి వైఏపీ కార్డు ద్వారా 35 కేజీల బియ్యం ఇవ్వాలని 90% సబ్సిడీతో పొందిన యూనిట్లు మంజూరు చేయాలని మండలాలలో నివసిస్తున్న కొండ రెడ్డి గ్రామాలలో రోడ్లు అన్ని కొండ రెడ్డి గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, శ్యామల వెంకటరెడ్డి కథల జనార్ధన్ రెడ్డి కథల సత్యనారాయణ రెడ్డి అందాల శ్రీరామ్ మూర్తి రెడ్డి కథల గణేష్ రెడ్డి ముర్ల రత్నాకర్ రెడ్డి కోట్ల శివారెడ్డి ముర్ల శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పర్వదినాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి : సకల శు భాలు కలుగజేసే మకర సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవాలని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, హెల్పర్లకు ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గుమస్తా అంబేద్కర్ లతో కలిసి ఆమె దుస్తులు అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు లోగిళ్లలో అంగరంగ వైభవంగా నిర్వహించుకునే భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలు ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపు కోవాలనే సదుద్దేశంతో తమ పంచాయితీలో విధులు నిర్వర్తిస్తున్న హెల్పర్లు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేయడం జరిగిందన్నారు.

మంజూరైన రోడ్డును త్వరితగతిన పూర్తి చేయండి

సొంత ఖర్చులతో జేసీబీని పెట్టి మరమ్మతులు చేసుకున్న సువ్వపల్లి గ్రామస్తులు

విశాలాంధ్ర - జీకే విధి : జీకేవీధి మండలం గాలికొండ పంచాయతీ సువ్వ పల్లి గ్రామస్తులు సొంత ఖర్చులతో రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. తమ గ్రామంలో 30 పీవీటీజీ కుటుంబాలు నివసిస్తున్నామని గ్రామానికి రహదారి సౌకర్యం లేక అనేక కష్టాలు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. పండించిన దినుసులు తరలించి విక్రయాలు జరుపు కోవడానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో ఏం చేయాలో తెలీక సతమతమవుతున్నామని వాపోయారు. గ్రామస్తు లందరం ఐక్యంగా రహదారి నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు వాహనాలు కిరాయికి తీసుకొని మట్టి రహదారి తాత్కా లికంగా స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసుకోవలసిన దుస్థితి నెలకొందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి చోట జన్మన్ పథకం ద్వారా రహదారులు గృహాలు మంజూరు చేస్తుందని మారు మూల గ్రామమైన మా పీవీటీజీలకి ఎటువంటి పథకాలు దరి చేరడం లేదని ఆ దిశగా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. గత్యంతరం లేని పరిస్థితిలో తాత్కాలిక మట్టి రహదారి నిర్మించుకొని తమ పండించిన దినుసులు తరలించి విక్రయాలు జరుపు కొని వాటి నుంచి వచ్చిన సొమ్ముతో కుటుంబ జీవనం గడుపుకోవాలని ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పిఓ, ఇతర అధికారులు స్పందించి తమ గ్రామానికి రహదారులు మంచినీరు పక్కా ఇల్లు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

కాఫీ పళ్ళు సేకరణ లక్ష్యాలు సాధించకపోతే చర్యలు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : కాఫీ పళ్ళు సేకరణ లక్ష్యాలు సాధించకపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ హెచ్చరించారు. శనివారం ఐటీడీఏ కార్యాలయంలో అరకు న నియోజక వర్గం మండలాల కాఫీ ఏఈవోలు, ఫీల్డ్ కన్సల్టెంట్లు, హార్టికల్చర్ కన్సల్టెంట్లతో కాఫీ పండ్ల సేకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అరకు నియోజకవర్గ పరిధిలోని సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించకుండా కథలు చెప్తే విననని కాఫీ ప్రాజెక్ట్ ను నిర్వహించడానికి క్షేత్రస్థాయి సిబ్బంది కష్టపడి పని చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన సిబ్బందికి ప్రోత్సాహక బహు మతులు అందజేస్తామని చెప్పారు. కాఫీ పండ్ల సేకరణలో 50 శాతం లక్ష్యాలు సాధించిన సిబ్బందిని కొనసాగిస్తామని, సాధించలేని సిబ్బందిని తొలగిస్తామని చెప్పారు.

ఎండీయు నిర్లక్ష్యంపై రేషన్ లబ్ధిదారులు ఆగ్రహం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం గాలికొండ పంచాయతీలో ప్రతీ నెలా వాహనం ద్వారా ఇంటింటికి వచ్చి సరుకులు ఇవ్వడం లేదంటూ లబ్దిదారులకు ఎండీయు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనం ద్వారా సరుకులు ఇవ్వక పోవడంతో 15 కిలోమీటర్ల దూరంలోని సప్పర్ల వచ్చి సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఇప్పటికే ఎండీయూపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. కావున తక్షణమే ఎండీయూను విధుల నుంచి తొలగించాలని కోరారు.

జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం : డాక్టర్ హేమాక్షి

విశాలాంధ్ర - బెలగాం : పుట్టినరోజు సందర్భంగా సీతానగరం మండలం బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి.హేమాక్షి పేదలకు, వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి బూర్జ గ్రామంలో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ మనం అందించే ఏచిన్న సాయమైనా ప్రయోజనం ఉంటుందని ప్రతీ సంవత్సరం పలు సందర్భాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మా నాన్నగారు దివంగత తెర్లి గౌరినాయుడు (డిపిఎంఓ) మాకెంతో స్ఫూర్తిదాయకమని, మా సోదరుడు ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్ మోహనరావు సామాజిక సేవా అంశాలలో నాకెంతో ప్రేరణ అని తెలిపారు. సేవా భావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయని, అవకాశం ఉన్నంత వరకు ప్రతీ ఒక్కరూ సేవా నిరతిని కలిగి ఉండాలని హితవు పలికారు. అనంతరం అక్కడ వృద్ధులతో మాట్లాడి ఆరోగ్యానికి ఆయుర్వేద వైద్యం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో తన భర్త (యూనియన్ బ్యాంక్ మేనేజర్) డి.రాజశేఖర్, తన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధి కోసమే పల్లె పండగ : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పల్లెలను అన్ని విధాల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమాన్ని అమలు చేసిందిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. శనివారం పార్వతీ పురం మండలం ఎంఆర్ నగరం, సితానగరం మండలం చిన్నరాయుడుపేటలో పల్లె పండుగలో భాగంగా మినీ గోకులాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిన నాడే అసలైన అభివృద్ధిని అందుకోసం ప్రభుత్వం గోకులాలు పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందిన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి మొండి చేయి చూపించిందిని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల వారి అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గోశాలల ప్రారంభం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం పరిధిలో ఎల్విన్ పేట పంచాయితీ, కలిగొట్టు గ్రామంలో, గుమ్మలక్ష్మీపురంలో కొండవీధిలో, దుమ్మంగి పంచాయతీ గుణద గ్రామాల్లో నిధులతో నిర్మించిన గోశాలలను శనివారం నాడు ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పాడి రైతులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే పశు సంపదను సంరక్షించే విధంగా కూటమి ప్రభుత్వం గోశాలలను నిర్మిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గుణద గ్రామంలో కొత్తగా నిర్మించిన సి.సి రహదారిని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాడి సుదర్శనరావు, ఎంపీడీవో సల్మాన్ రాజు, జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, డి.టి శేఖర్, సర్పంచ్ క్రాంతి, ఎన్.ఆర్.జి.ఎస్ ఏపీఓ, పంచాయతీరాజ్ ఏఈ, నాయకులు భూషణ్ రావు, సుధా, రామకృష్ణ, మన్మథ, రాజేష్, లోవరాజు, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టబడి ఉంది

ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఉద్యోగులు సిబ్బందికి ఎమ్మెల్యే వస్త్రాలు, పంపిణీ, చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులు సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రత్యేకత ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఉద్యోగులు సిబ్బంది కార్మికులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర - సీతంపేట : మండలం ఓల్డ్ ఎస్టి స్ట్రీట్ కు చెందిన దొనక ప్రశాంతి ఇంటి నుండి వెళ్లిపోయి గత కొన్ని రోజు లుగా కనిపించడం లేదని భర్త సుందర్రావు అలియాస్ ప్రవీణ్ 32 సంవత్సరాలు ఈ సంఘటనపై బిడ్డిక సూరమ్మ వైఫ్ ఆఫ్ లేట్ మోహన్రావు సీతంపేట పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనరావు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

రోడ్డు భద్రతపై నియమాలపై వాహనదారులకు అవగాహన

విశాలాంధ్ర - సీతంపేట : మండల కేంద్రంలో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, మైనర్ వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, 18 సంవత్సరాల దాటిన వారు వాహనాలు నడిపిన వ్యక్తులు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని ఎస్సై అమ్మనరావు వాహన శోధకులకు తెలిపారు.

భారతీయ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - సీతంపేట : మండలం పులిపుట్టి పంచాయతీలో ఉన్న భారతి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ సంకురీ తెలిపారు. విద్యార్థులకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు విశిష్టతను, తెలుగు సాంప్ర దాయాలను తెలియపరిచే విధంగా నిర్వ హించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

మన్యం జిల్లాలో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలి : సీపీఎం

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో జైకానిధులు 137 కోట్లు రూపాయిలు నిధులు విడుదల చేసి మన్యం జిల్లా లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులు ను అభివృద్ధి చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం తిరుపతి రావు, కె రామస్వామి డిమాండు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టులు వెంగళరావు సాగర్ ,పెద్దగడ్డ, ఒట్టిగడ్డ, పెదంకలాం ప్రాజెక్టులకు జపాన్ ప్రభుత్వం నుంచి జైకా నీధులు 137 కోట్ల రూపాయలు గత ప్రభుత్వంలో మంజూరయ్యాయి అని జైకా నిధుల కోసం గత ఏడు, ఎనిమిది సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టు అధికారులను జపాన్ పంపించి అనేకమైన శిక్షణలు ఇప్పించి ,నిధులు తెప్పించారు కానీ నిధులు పూర్తిస్థాయిలో పనులు జరగలేదని సిపిఎం పార్టీ నాయకులు ఆరోపించారు ప్రాజెక్టులు గత ఐదేళ్ల నుండి మరమ్మతులు చేయక పూర్తిగా మట్టిపూడుకుపోయి చివరి భూములకు నీరు అందే పరిస్థితి లేదు. వెంగళరావు సాగర్ వట్టిగడ్డ ప్రాజెక్టుల పరిధిలో రైతులే ప్రొక్లైన్స్ పెట్టి గత ఖరీఫ్ సీజన్లో పనులు చేయించుకుని చివరి భూములకు నీరు తీసుకువెళ్లారని నాయకులన్నారు అలాగే కాలువలు మరమ్మత్తుల జరగకపోవడంతో పూర్తిస్థాయిలో చివరభూ ములుకు నీరు అందక పంటలు పోయే పరిస్థితి ఏర్పడుతుందనీ అన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం, పార్టీ కూటమి ప్రభుత్వం స్థానిక మంత్రి సంధ్యారాణి,గారు చొరవ తీసుకొని వట్టిగడ్డ, పెద్ద, గడ్డ పెదంకలాం వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పరిధిలో గల జైకాన్ నిధులు తెప్పించి పూర్తిస్థాయిలో కాలువలు లైనింగ్ పనులు చేయించి చివరి భూమి వరకు నీరు వెళ్లే విధంగా కాలువలు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు అలాగే ఇప్పటికే పనులు చేసి బకాయిలు ఉన్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్లో నాలుగు ప్రధాన ప్రాజెక్టుల్లో పనులు జరగకపోతే రానున్న రోజుల్లో ప్రాజెక్టు పరిధిలో సగం భూమికి కూడా నీరందే పరిస్థితి ఉండదని చెప్పారు ఇప్పటికైనా పై సమస్యల పరిష్కారం చేయకపోతే రైతులందరినీ రానున్న బడ్జెట్ సమావేశాల ముందు రైతులను కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మున్సిపల్ లైబ్రరీ అసిస్టెంట్ మృతి

పెళ్లయి సంవత్సరం కాక ముందే మృతి దుఃఖ సాగరంలో కుటుంబ సభ్యులు వరుస మరణాలతో ఆందోళన చెందుతున్న బంధువులు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక చర్చి వీధిలో గల మున్సిపల్ గ్రంథాలయంలో లైబ్రరీ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కె.దుర్గా ప్రసాద్ (30) మృతి చెందారు.అనారోగ్యానికి గురైన దుర్గా ప్రసాద్ ను కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యం అందుతుండగానే మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులు దుఃఖసాగరంలో మునిగారు.ఆయనకు గత సంవత్సరం ఫిబ్రవరి 27వ తేదీన వివాహం కూడా జరిగింది.ఆయన తండ్రి శంకర్రావు మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో మరణించారు.దుర్గాప్రసాద్ సోదరుడు కరోనా సమయంలో మృతి చెందాడు.కారుణ్య నియామకంలో భాగంగా దుర్గాప్రసాద్ కు లైబ్రరీ అసిస్టెంట్ గా మున్సిపల్ అధికారులు పోస్టింగ్ ఇచ్చారు. గత మూడు నెలల క్రితమే ఈయన నానమ్మ కూడా అనారోగ్యంతో మృతి చెందింది.ఈ కుటుంబంలో వరుసగా మరణాలు సంభవించడంతో కుటుంబ సభ్యులతో, పాటు బంధువులు, స్థానికులు దుఃఖ సాగరంలో మునిగారు మృతునికి భార్య తల్లి ఉన్నారు. దుర్గాప్రసాద్ భార్య రోదన స్థానికుల మనసును కలచివేసింది.దుర్గాప్రసాద్ మృతి పట్ల మున్సిపల్ చైర్పర్సన్ కమిషనర్ పాటు, కార్యాలయంలోని పలు విభాగాల అధికారులు, స్నేహితులు సిబ్బంది మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

గిరిజన అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలి

మోహన్ పాల్ గిరిజన ప్రజా సమాఖ్య ఉత్తరాంధ్ర అధ్యక్షుడు మోహన్ పాల్

విశాలాంధ్ర - సీతంపేట : మండలం కిల్లాడ పంచాయతీ లో సుమారు ఇరవై మంది గిరిజన అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలని కోరుతూ పోస్టల్ రిలీజ్ చేయడం జరిగింది అని ప్రజా సమైక్య అధ్యక్షుడు సవర. మోహన్ పాల్ తెలిపారు. ఆదివాసి ఐక్యత వర్ధిల్లాలి అంటూ, ప్రజలందరికీ సమ్మె కార్యక్రమానికి విజయవంతం చేయడానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని అధ్యక్షులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి. మన్మధరావు, సుందర్రావు మాస్టర్, రామస్వామి, ప్రకాష్ కిల్లాడ పంచాయతీలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విశాఖపట్నంలో
కాశ్మీర్ స్నో ఫాల్ అనుభూతి కొద్ది రోజుల్లో

విశాలాంధ్ర - బెలగాం : ఆంధ్రప్రదేశ్ లో మొట్ట మొదటిసారిగా కైలాసపురం పోర్ట్ క్రీడా ప్రాంగణంలో భారీ వ్యయంతో పెర్మనెంట్ స్నో స్టేషన్ ను మిత్రులు ప్రవీణ్ మరియు మిత్రులు ఏర్పాటు చేస్తూ ట్రయిల్ రన్ చూడటానికి వారి ఆహ్వానం మీద వెళ్లి అక్కడ చేసిన ఏర్పాట్లు అద్భుతంగా వున్నాయని అనుటలో సందేహం లేదని మాజీ ఎపి

టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. మీ విశాఖ పర్యటనలో మీరు అందరూ తప్పకుండా చూసి విశాఖలో కాశ్మీర్ అనుభూతి తప్పకుండా ఫీల్ అవుతారని మిత్రులు ప్రవీణ్ అండ్ రాకేష్ కుమార్ లకు ఆల్ ది బెస్ట్ తెలుపుతున్నానని జమ్మాన ప్రసన్న కుమార్ తెలిపారు.

పల్లెల అభివృద్ధి కోసమే పల్లెపండుగ

చిన్నారాయుడుపేటలో మినీ గోకులం ప్రారంభం చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - సీతానగరం : పల్లెలను అన్ని విధాల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమాన్ని అమలుచేసిందని, దీనిద్వారా పల్లెల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. శనివారంనాడు మండలంలోని చిన్న రాయుడు పేటలో రైతు మర్రాపు సత్యనారాయణ మినీగోకులంతో పాటు పార్వతీపురం మండలంలో ఎంఆర్ నగరంలో పల్లె పండుగలో భాగంగా మినీగోకులాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిననాడే అసలైన అభివృద్ధని, అందుకోసం ఎన్ డి ఎ ప్రభుత్వం గోకులాలుపేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందిన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం పాడి పరిశ్రమఅభివృద్ధికి మొండిచేయి చూపించింది న్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నివర్గాల అభివృద్ధికోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు సాల హరగోపాల్, పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, కె యస్ ఆర్, గొట్టాపు వెంకటనాయుడు, బోను చంద్రమౌళి, గౌరజాన చంద్రమౌళి, మర్రాపు సత్యనారాయణ,, బూరాడ చిరంజీవి, బొమ్మినాయిని లక్ష్మణరావు,

జక్కుఫకీరునాయుడు, తాన్న సత్యనారాయణ, బొంగు సురేష్, పోల శ్రీనివాసరావు,మర్రాపు యోగేశ్వరరావు, గుప్తాదిత్య పట్నాయక్, గౌరీ, రవి, గుంపస్వామి, తవిటన్నదొర, సర్పంచ్ సాంబన్న దొర, పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ, పశువైద్యులు డాక్టర్ రామారావు, కార్యదర్శి పిల్లి మురళి, గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్, సబ్బాన శ్రీనివాసరావు, బుడితి శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు,,తెంటు వెంకటఅప్పలనాయుడు, సంజీవి నాయుడు, తాన్న గుంపస్వామి, తాన్న కూర్మి, తెంటు రామినాయుడు, తాన్న తిరుపతిరావు, తాన్న శ్రీహరి, దాసరి శ్రీనివాసరావు, బంకురు చిన్నం నాయుడు, ఉడమల సూర్యనారాయణ, ఏగిరెడ్డిభాస్కరరావు, రామక్రిష్ణ నాయుడు,రెడ్డి సింహాచలం నాయుడు, సోమిరెడ్డి రమేష్, నాగభూషణరావు, శ్రీనివాసరావు, వంజరాపు గుంపస్వామి నాయుడు, శ్రీరాముల నాయుడు, మూడడ్ల వెంకటనాయుడు, వాకాడ పారినాయుడు, గాజాపు తాతబాబు, గొట్టాపు అప్పారావు, తెంటు రామారావు, తేలుచంద్రశేఖర్, రెడ్డి అన్నం నాయుడు, కొల్లి సురేష్,

బొన్నాడ సత్యనారాయణ, నీరస చంద్రశేఖరరావు కళ్యాణ బలరాం, బుడితి గోపాలకృష్ణ, కంద్యాన రవీంద్ర నాయుడు, బలగ ధనంజయ నాయుడు, బీజేపీ అధ్యక్షులు బాలు యాదవ్, జనసేన అధ్యక్షులు పాటి శ్రీనుతదితర టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధే కూటమి లక్ష్యం
రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర - కురుపాం : ఆంధ్రప్రదేశ్‌లో పాడి పరిశ్రమ అభివృద్ధే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం క్రృషి చేస్తూ పాడి రైతులకు అండగా నిలుస్తోందని రాష్ట్ర విప్, ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి అన్నారు. శనివారం సాయంత్రం కురుపాం మేజర్ పంచాయతీ పరిదిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 2 లక్షల 30 వేలతో నిర్మించిన గోకులం షెడ్డులను కురుపాం, పూతిక వలస, తోటగూడలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్లక్ష్యం చేయడం వల్ల పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్నికల ముందు పాడి రైతులు సమస్యలు గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాడిపరిశ్రమ అభివృద్ధి కి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో యుద్ధ ప్రాతిపదికన గోకులం షెడ్డు లను నిర్మణానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. అర్హులైన పాడి రైతులు ఈ సదావకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో ఉమామహేశ్వరి, ఈఓఆర్డీ రమేష్ బాబు, ఉఫాది హామీ ఎపిఓ పి.బావాజీ, తేదేపా మండల కన్వీనర్‌లు కెవి కొండయ్య, పాడి సుధా, మాజీ ఎంపీపీ జివి రమణ మూర్తి, నాయకులు బలగ రామకృష్ణ, కర్రి శ్రీనివాస్, సుకేష్ పండా సువ్వాన గోవింద, ఆకుల రమేష్, సురేష్, జనసేన నాయకులు ఎన్.వంశీ పాల్గొన్నారు.

గ్రామ రక్షకునిగా పని చేసిన వడ్డె ఓబన్న

విశాలాంధ్ర - పార్వతీపురం : స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఆదేశాలపై జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ డా.ఓ. దిలీప్ కిరణ్ వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ దిలీప్ కిరణ్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న 1807 జనవరి 11 వ తేది నాడు రేనాటి ప్రాంతాలలో నొస్సం గ్రామంలో వడ్డె సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు జన్మించారన్నారు. వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా పని చేశారని, రైతులపై అధిక పన్నులు విధించడం వలన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసే పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన తీరు వీరోచితమని, భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్థవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న అని గుర్తుచేశారు. వడ్డె ఓబన్న పేద రైతులు గ్రామస్తులు హక్కులను కాపాడటానికి వారికి న్యాయం చేయాలని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించేందుకు తమ ప్రాణాలను కూడా త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రతీ ఒక్కరూ తమ జీవితంతో స్వాతంత్ర సమరయోధులును ఒక ఆదర్శంగా తీసుకోవాలని, వారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఆర్ఐ నాయుడు, రాంబాబు, ఆర్ఎస్ఐలు, ఎస్బీ ఎస్సై లు, ఎస్బి, డిసిఆర్బి, ఎస్.టి.ఎఫ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - కురుపాం : తప్పిన పెను ప్రమాదం కురుపాం మెయిన్ రోడ్ లో ఎస్బిఐ రోడ్డు సమీపంలో విద్యుత్ మెయిన్ వైర్లకు నీలగిరి కర్రలతో వెలుతున్న లారి తగలటంతో ఒక్క సారిగా నిప్పులు రాలాయి. అదృష్టవాసాత్తు విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదు. నిత్యం ఒరిస్సా వైపు నుంచి వస్తున్న లారీలు ఎత్తైన లోడ్ తో

ప్రధాన విద్యుత్ వైర్లు ఢీకొట్టడం జరుగుతుంది. దశాబ్దాల క్రితం వేసినవి కావడంతో బాగా క్రిందకి వైర్లు వేలాడుతూ ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి, ఈ ప్రమాదంలో వైర్లు తెగి పడితే భారీ నష్టాన్ని చూడాల్సి వస్తుంది. విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించీ విద్యుత్ లైన్ పైకి లాగి బిగించే చర్యలు తీసుకోవాలని మెయిన్ రోడ్డు ప్రజలు కోరుతున్నారు.

కాలీఫ్లవర్...కట్టిపడేస్తోంది!

విశాలాంధ్ర- జికె.వీధి (అల్లూరి జిల్లా) : అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని ఊబలలో వంగపండు రంగుతో విర బూసిన కాలీఫ్లవర్ చూపరులను కట్టిపడేస్తోంది. గిరిజన రైతు కే.రామచంద్ర... తన వ్యవసాయ భూమిలో క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, కొత్తిమీర, ఆకుకూరలు విస్తారంగా పండిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తెలుపు వర్ణంలో ఉన్న కాలీఫ్లవర్, ఆకుపచ్చ వర్ణంలో ఉన్న బ్రోకోలి... మన్యం వారపు సంతల్లో తరచూ చూస్తుంటాం. ఒకే జాతికి చెందిన పంటను వివిధ వర్ణాల్లో పండించుకోవచ్చని శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా నిరూపించారు. సత్ఫలితాలూ ఇస్తున్నాయి. ఈక్రమంలోనే ముదరు గులాబీ రంగులో ఉన్న విత్తనాన్ని ఆయన తన పొలంలో నాటారు. కాలీఫ్లవర్ వికసించి గులాబీ రంగులో చూడముచ్చటగా ఉండడంతో ప్రతి ఒక్కరూ దిన్ని తిలకించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

ప్రజ్ఞ కళాశాలలో సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ప్రజ్ఞ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు బోగీ మంటలు వేసి ముగ్గుల పోటీలు, గాలిపటం ఎగురవేయడం కార్యక్రమాలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు, అడ్వైజర్లు ఖగేష్, ఈశ్వర రావులు మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి, సాంప్రదాయాలు పూర్వీకులు ఎలా చేసేవారో అవగాహన కలిపించామన్నారు. బోగి, సంక్రాంతి, కనుమ విశిష్టత కోసం తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో హంగామా చేశారు.

గిరిజనులు నాటు వైద్యం, పసర మందులకు దూరంగా ఉండాలి

డాక్టర్ డీకే హిమబిందు

విశాలాంధ్ర - సీలేరు : గిరిజనులు నాటు వైద్యం పసర మందులకు దూరంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డీకే హిమబిందు తెలిపారు. శనివారం గూడెం కొత్తవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ శివారు గ్రామమైన కొండజర్త గ్రామంలో దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డీకే.హిమబిందు, వైద్య సిబ్బంది చెరుకుమల్లు గ్రామం నుంచి 8 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి గ్రామానికి వెళ్లారు. గ్రామంలో 69 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు జ్వర బాధితులకు రక్తపూతలు స్వీకరించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి

మాట్లాడుతూ, ప్రస్తుతం వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో అతిసార, జ్వరాలు ప్రబలుతున్నాయని ఆమె తెలిపారు. జ్వరాలు ప్రబలిన వెంటనే బాధితులు ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. జ్వరాలను నిర్లక్ష్యం చేయరాదని, మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలని ఆమె సూచించారు. గిరిజనులు మంచులో తడవకుండా, చలి నుండి రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాలింతలు, గర్భిణీలు క్రమంగా ఆరోగ్య తనిఖీలు

చేయించుకోవాలన్నారు. గర్భిణులు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని, ప్రసవ సమయానికి 10 రోజులు ముందుగానే ఆసుపత్రిలో చేరాలన్నారు. చిన్నా రుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ పోతురాజు, ఏఎన్ఎంలు సీతా, మత్స్యకొండ పారామెడికల్ సిబ్బంది బాలకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ద్వారా యువతకు ఇంటర్న్ షిప్ అవకాశాలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు నైపుణ్యపరమైన శిక్షణ ఇచ్చే ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించ నున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ ద్వారా రాబోయే ఐదేళ్లలో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ప్రారంభమైనట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా యువత ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు మోదీ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందిం చాలని సంకల్పించినట్లు తెలిపారు. 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉన్నాయని, ఇంటర్న్‌షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఇంటర్న్ షిప్ స్కీంకు అర్హత సాధించడానికి దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. ఐటిఐ నుంచి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇనిస్టిట్యూట్ నుంచి డిప్లొమా లేదా బిఎ, బిఎస్సీ, బికాం, బిసిఎ, బిబిఎ, బి - ఫారం వంటి డిగ్రీని కలిగి 21-24 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులని అన్నారు. ఆన్ లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రాంలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తేల్చిచెప్పారు. దీనిలో భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద ప్రతీ ఒక్కరికీ బీమా కవరేజీ లభిస్తుందని అన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు https://pminternship.mca.gov.in వెబ్ సైట్ ద్వారా ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారని, ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారని అన్నారు. ఇంటర్న్ షిప్ కు జనవరి 21వ తేది ఆఖరని అన్నారు. మరిన్ని వివరాలకు 9676965949 నెంబరును సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

పేకాట, కోడిపందేలు ఆడినవారిపై కఠిన చర్యలు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో తేదీ అనగా 13.01.2025 నుండి బోగీ, సంక్రాంతి, కనుమ సంబరాలు పురస్క రించుకొని, గ్రామాలు మరియు పరిసర ప్రాంతాలలో ఏ విధమైన అవాంచనీయ సంఘటనలుకు పాల్పడిన మరియు పేకాట, కోడిపందేలు డబ్బులు పనముగా పెట్టి ఆటలు ఆడిన మరియు ఆడించిన వారిపై, పోలీస్ వారు నియమ నిబంధనలు ఉల్లఘించినట్లు బావించి, అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని మక్కువ ఎస్సై ఎం వెంకటరమణ పోలీస్ నోటీసు ద్వారా తెలియపరచడమైనది.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డె ఓబన్న 1870 జనవరి 11 వ తేదిన నంద్యాల జిల్లా సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో వడ్డె సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు జన్మించారన్నారు. వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా పనిచేశారని, రైతులపై అధిక పన్నులు విధించడం వలన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసే పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు గ్రామస్తులు హక్కులను కాపాడటానికి వారికి న్యాయం చేయాలని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించేందుకు తమ ప్రాణాలను కూడా త్యాగం చేశారని గుర్తుచేశారు. తమ జీవితంతో స్వాతంత్ర సమరయోధులు ఒక ఆదర్శంగా తీసుకోవాలని, వారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితులలో కూడా ఆత్మవిశ్వాసంతో ముందుసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, కె.ఆర్.సి ప్రత్యేక ఉపకలెక్టర్ పి. ధర్మచందర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి ఎస్. కృష్ణ, ఎఫ్ సెక్షన్ పర్యవేక్షకులు జి. శ్రీరామ్మూర్తి, వడ్డే కుల అధ్యక్షులు కె. శంకరరావు ఇతరులు పాల్గొన్నారు.

సెలవు దినములో తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటాం
ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : సెలవు దినములలో తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు నిర్వహిస్తే అడ్డుకుంటామన్నారు. తరగతులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కుల కోసం విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా అనేక గ్రూప్ పేరుతో తరగతులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : సంక్రాంతి సంబరాల కార్యక్రమాలు ఔరా అని పించింది. సంస్కృతీ, సాంప్రదాయ కళానృత్యాల ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కళాభి మానుల ఉత్సాహం ఉరక లేసింది. గిరిజన, పౌరాణిక, ఏకపాత్రాభి నయం, జానపద, కూచిపూడి, థింసా బృంద నృత్యాల కళా స్ఫూర్తి వెల్లివిరిసింది. జబర్దస్త్ నటుడు శాంతి కుమార్ హాస్య మిమిక్రీ నవ్వులనుపోయించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాల వేడుకలను శనివారం సందడిగా ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ దంపతులతో పాటు ఇతర శాఖల జిల్లా అధికారులు ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు. సాంప్రదాయ, సాంస్కృతిక ప్రదర్శనలు గణేశ స్తుతి నాట్య ప్రదర్శనతో జిల్లా కలెక్టర్ దంపతులను స్వాగతాన్ని పలికారు. మక్కువ మండలం వి.బి.పురం సాయి బృందం ప్రదర్శించిన తప్పెట గుళ్ళు, పూర్ణిమ, దేవిశ్రీ శిష్య బృందం మూషిక వాహన నృత్యాలు, మాధురి, శ్రావణి బృందం స్వాగత కృష్ణా, శాంతినికేతన్ స్కూల్ చిన్నారుల టం టం పాటకు బృంద నృత్యాలు, అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల కోలాటం అందరినీ ఉర్రూతలూగించింది, పెద్దూరు మర్రపు నారన్నాయుడు ప్రదర్శించిన నారద ఏకాభినయం, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన థింసా బృంద నృత్యాలు అందరినీ ఉత్తేజపరచాయి. వేయినామాల వాడా వెంకటేశా బృంద నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘల్లు ఘల్లు జానపద బృంద నృత్యాలు, జబర్దస్ శాంతి కుమార్ హాస్య మిమిక్రీ నవ్వులనుపోయించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వై.సత్యం నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, ఇతర శాఖల అధికారులు, కళాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

శంబర జాతరపై డివిజన్ స్థాయి పోలీస్ అధికారులతో సమీక్షించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ దైవం, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి, గిరిజనదేవతగా పేరు గాంచిన శ్రీశంబర పోలమాంబ అమ్మవారి జాతర పండుగ ఈనెల 27,28,29న తేదీల్లోఅంగరంగ వైబవంగా జరగనున్న సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు తదితర అంశాలపై పోలీస్ అధికారులతో , జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి శనివారం నాడు సమావేశం ఏర్పాటుచేసి దిశా నిర్దేశం చేశారు.పోలీసు అధికారులు నిర్వహించాల్సిన విధి నిర్వహణ,తీసుకోవాల్సిన భద్రత చర్యలపై జిల్లా ఎస్పీ కూలంకుశంగా వివరించారుశంబర పోలమాంబ అమ్మవారి జాతర, గిరిజన జాతర పండగను తిలకించేందుకు వివిధ ప్రాంతాలు, వివిధరాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేకంగా వారి రాకపోకలకు, భద్రతకు ఎటువంటి అవాంతరం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆలయల ప్రాంగణం,

క్యులైన్ లో భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ముఖ్యంగా తోపులాటకు తావు లేకుండా ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా, భక్తుల యొక్క వ్యక్తిగత భద్రతకు గట్టి భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక క్రైం బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు సూచనలు చేసేందుకు అన్ని ముఖ్య కూడళ్లలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని తెలియజేసారు. వాహనాల పార్కింగ్, దారి మళ్లింపు ఉన్న ప్రతి చోటా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ఎంట్రీ ఎగ్జిట్ గేటుల వద్ద భక్తులకు సమాచారం పూర్తిగా తెలిసేలా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలనీ, సిరిమాను తిరిగే మార్గంలో ఎక్కువ మంది ప్రజలు రాకుండా చూసేందుకు ఏరియా క్లియరెన్సు పార్టీలను, రోప్ పార్టీలను ఏర్పాటు చేయాలని, సిరిమాను తిరిగే ప్రదేశాలలో ఎటువంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా రెవెన్యూ యంత్రాంగం, దేవాదాయ శాఖ ప్రోటోకాల్ సిబ్బంది, మున్సిపల్ తదితర సంబంధిత శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన, సాలూరు పట్టణ సిఐ అప్పలనాయుడు, సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ, సాలూరు రూరల్ ఎస్ఐ నరసింహ మూర్తి, పాచిపెంట ఎస్సై వెంకట సురేష్, మక్కువ ఎస్సై వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు

విశాలాంధ్ర - పార్వతీపురం : సంక్రాంతి సంబరాలు వేడుకలలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయ ముఖద్వారం నుంచి ప్రధాన రహదారి గేటు వరకు దారిపొడుగునా వేసిన రంగవల్లులను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తిలకించారు. సాంస్కృతీ, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా మహిళలను, విద్యార్థినుల వినూత్నంగా తీర్చిదిద్దిన ముగ్గుల ప్రతిభ ఆలోచింపజేశాయని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రతిష్ఠను పెంపొందించేలా రెండు రోజుల పాటు సంక్రాంతి సంబరాల వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, రైతులు ధన, ధాన్యాలతో సుభీక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఎస్. గౌరమ్మ, జి. శ్రావణి బృంద సభ్యులు, కె.పవిత్రలు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. న్యాయ నిర్ణేతగా పార్వతీపురం మండల విద్యా శాఖ అధికారి వై. విమలకుమారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమ లత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కనకదుర్గా, సిడిపివోలు, తదితరులు పాల్గొన్నారు.